రేషన్‌కార్డు లేని రైతుల ఫ్యామిలీ గ్రూపింగ్ సర్వే ప్రారంభం

దోమ, ఆగస్టు 28: రేషన్‌కార్డు లేని రైతుల ఫ్యామిలీ గ్రూపింగ్ సర్వేకు మండల పరిధిలోని అన్ని గ్రామాల రైతులు సహకరించాలని దోమ మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావు అన్నారు. మండల పరిధిలోని కిష్టాపూర్,అనంతరెడ్డిపల్లి గ్రామాల్లో రైతు రుణమాఫీలో భాగంగా కుటుంబ సభ్యుల నిర్ధారణ కోసం రేషన్‌కార్డు లేని రైతుల ఫ్యామిలీ గ్రూపింగ్ సర్వే నిర్వహించినట్లు ఏవో ప్రభాకర్ రావు పేర్కొన్నారు.సర్వేలో భాగం గా బుధవారం రెండు గ్రామాల్లో 25 మంది రైతుల ఫ్యామిలీ గ్రూపింగ్ సర్వే నిర్వహించినట్లు తెలిపారు.ఈ డాటాను సంబంధిత యాప్‌లో అప్‌డేట్ చేశామన్నారు. ఉన్నతాధికారులు తమకు పంపిన లిస్టు ప్రకారం ఈ సర్వే చేస్తున్నామన్నారు.అ ధికారులు మీ గ్రామానికి ఎప్పుడు వస్తారనేది ఒక రోజు ముందుగానే ఏఈవోలు తెలియజేస్తారని దీనికి ప్రతి రైతు సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈవో బాబ్యానాయక్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

బొంరాస్‌పేట, ఆగస్టు 28 : దుద్యాల మండలంలోని లగచెర్ల, దుద్యాల, కుదురుమల్ల, గౌరారం, ఆలేడు, హకీంపేట, పోలేపల్లి గ్రామాలకు చెందిన 15 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మీ చెక్కులను బుధవారం తహసిల్దార్ దానయ్య లబ్ధి దారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడ బిడ్డల పెళ్లిళ్లు చేయ డానికి తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం రూ.100116లు ఆర్థిక సాయం చేస్తుందని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్, పార్టీ నాయకులు సీసీ వెంకటయ్య, పులీందర్‌రెడ్డి, వెంకటయ్య పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

వికారాబాద్, ఆగస్టు 28: మున్సిపల్ దర్బార్ కార్యక్రమంలో వచ్చిన ప్రజా సమస్యలు పరిష్కరించాలని బుధవారం వికారాబాద్ మున్సిపల్ కమిషనర్‌కు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానంగా డ్రైనేజీ వ్యవస్థ, కొన్ని చోట్ల రోడ్ల నిర్మాణం, పార్క్ ల సమస్య, డ్రైనేజీ పూడికతీత, వృద్ధులకు , వితంతువులకు పెన్షన్ సమస్య, శిథిలావస్థకు చేరిన ఇండ్లు, చెత్త సేకరణ, తదితర సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి, ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్ రెడ్డి, మా శారద హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ రాజశేఖర్, బీజేపీ వికారాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందు, పట్టణ అధ్యక్షుడు నరోత్తం రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు మాధవి, జిల్లా ఉపాధ్యక్షుడు వికారాబాద్ ఇంచార్జ్ రాజేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు, యువ నాయకులు పాల్గొన్నారు.

రుణమాఫీ కాని రైతుల వివరాల సేకరణ

రుణ మాఫీపై కుటుంబ సమగ్ర సర్వే చేస్తున్న ఏవో జ్యోతి

వికారాబాద్, ఆగస్టు 28 :రుణమాఫీకి సంబంధించి కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమాలు ప్రారంభమైనట్లు డీఏవో స్వరూప తెలిపారు. బుధవారం వికారాబాద్ మండల పరిధిలోని గొట్టిముక్కుల, మాధారం గ్రామాలకు వ్యవసాయాధికారులు వెళ్లి రుణ మాఫీ కాని రైతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యుల నిర్ధారణ, రుణ మాఫీ కాక పోవ డానికి గల కారణాలను వ్యవసాయాధికారులు రుణ మాఫీ పోర్టల్‌లో నమో దు చేశారు. రుణ మాఫీ కాని రైతుల నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. అనంతరం గొట్టిముక్కల రైతు వేదికలో ఆయా గ్రామాల రైతులకు వరి సాగుపై శాస్త్రవేత్తలతో రైతు క్షేత్ర పాఠశాల పై అవగాహన కల్పించారు. వరి పంట సాగుకు అవసరమైన మందులు, ఎరువులు తదితర వాటిని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మండల వ్యవసాయాధికారి జ్యోతి, ఏఈవో అయ్యప్ప రైతులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో చేరండి

కొడంగల్, ఆగస్టు 28: అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో చేరి భవిష్యత్తును తీర్చిద్దుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ రఫీయా ఖానమ్ కోరారు. ఈ సందర్భంగా బుధవారం ఆమె విలేకరులతో మాట్లా డుతూ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రథమ సంవత్సరం బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో ప్రవేశాలకు నోటీఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. రెగ్యూలర్‌గా చదవలేని విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని డిగ్రీ పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఈనెల 31తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంవొ అదే వి ధంగా ద్వితీయ, తృతీయ సంవత్సరాల్లో చదువుకునే విద్యార్థులు త్వరగా ట్యూషన్ ఫీజులు చెల్లించుకోవాలని, డిగ్రీ 2015-16 నుంచి 023-24 విద్యా సంవత్సరం వరకు అడ్మిషన్ పొంది సకాలంలో ఫీజు చెల్లించని విద్యార్థులు ఈనెల 31వ తేదీ లోపు ట్యూషన్ ఫీజు చెల్లించాలని సూచిం చారు.

ఖాళీగా ఉన్న పోస్టులకు అధ్యాపకులు కావాలి

వికారాబాద్, ఆగస్టు 28 : వికారాబాద్ జిల్లా బూర్గుపల్లి సమీపంలో ఉన్న మోమిన్‌పేట తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల (బాలికల) పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులకు అధ్యాపకులు కావాలని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఉషాకిరణ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీటీ ఫిజికల్ సైన్స్, ఇంటర్మీడియట్ ఒకేషనల్ జియో థెరపీ, జేఎల్ ఫిజికల్ సైన్స్‌లకు అధ్యాపకులు కావాలన్నారు. ఇందుకుగాను డెమోలు ఎస్‌జీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ జేసీ కొత్తగాడి , వికారాబాద్ నందు ఈ నెల 30న జరుగుతాయన్నారు. ఉదయం 9 గంటల నుంచి ప్రారంభం అవుతాయని, సంబంధిత రెస్యూమ్ సర్టిఫికెట్లు తీసుకొని హాజరు కావాలని సూచించారు.

నేడు హిందూ ఉత్సవ కమిటీ సమావేశం

పరిగి, ఆగస్టు 28: పరిగి పట్టణ హిందూ ఉత్సవ కమిటీ సమావేశం 29వ తేదీ గురువారం సాయంత్రం 5.30 గంటలకు పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతుందని ఉత్సవ కమిటీ వారు తెలిపారు. ఈ సమావేశంలో హిందూ ఉత్సవ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్లు పేర్కొన్నారు. సమావేశానికి పెద్ద సంఖ్యలో హాజరవ్వాలని కోరారు.

ఎస్‌బీఐలో సిబ్బందిని పెంచాలి

బ్యాంక్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

బొంరాస్‌పేట, ఆగస్టు 28 : మండల కేంద్రంలోని ఎస్‌బీఐలో సిబ్బందిని పెంచి ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కొత్తూరు చంద్రయ్య, ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో రైతులు మేనేజర్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. బ్యాంకులో రెండు క్యాష్ కౌంటర్లు ఏర్పాటు చేయాలని, ఇద్దరు ఫీల్డ్ ఆఫీర్లను నియమించాలని, ఖాతాలలో నిల్వ తెలియజేయడానికి ఇద్దరు సిబ్బందిని నియమించాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. సిబ్బంది సంఖ్య తగినంతగా లేకపోవడంతో రైతులు, ఖాతాదారులు గంటల తరబడి బ్యాంకులో నిలబడాల్సి వస్తుందని వారు తెలిపారు. రైతులకు కొత్తగా పంట రుణాలు ఇవ్వడం లేదని, చాలా మంది రైతులకు రుణమాఫీ జరుగలేదని, త్వరగా పంట రుణాలు ఇవ్వాలని, అర్హులందరికీ రుణాలు మాఫీ చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో డప్పు వెంకటయ్య, రాములు, రైతులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పింఛన్ రూ.6 వేలకు పెంచాలి

జెండావిష్కరణ చేసిన జిల్లా అధ్యక్షులు శాంప్రసాద్‌ముదిరాజ్

వికారాబాద్, ఆగస్టు 28 : దివ్యాంగుల పింఛన్ రూ.నాలుగు వేల నుంచి ఆరువేలకు పెంచాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్‌పీఎస్) జిల్లా అధ్యక్షులు శాంప్రసాద్‌ముదిరాజ్ అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బ్లాక్ గ్రౌండ్‌లో వీహెచ్‌పీఎస్ 18వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వికలాంగునికి అంత్యోదయ, అన్నయోజన రేషన్ కార్డును తక్షణమే ఇవ్వాలన్నారు. వృద్ధాప్య పింఛన్‌ను రూ. నాలుగు వేలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి సుభాని, సహాయ కార్యదర్శి రాములు, మహిళా ఉపాధ్యక్షులు హుస్సేన్‌బీ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న సీఐ నాగరాజు

వికారాబాద్, ఆగస్టు 28 : ప్రజలు, వాహనదారులు రోడ్డు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని వికారాబాద్ సీఐ నాగరాజు తెలిపారు. బుధవారం వికారాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పీ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు పోలీస్ బృందంతో కలిసి వాహనాల నెంబర్ ప్లేట్లు, సైలెన్సర్లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించామన్నారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలను నడిపేవారిని, సైలెన్సర్ మార్చి అధిక శబ్దం వచ్చేలా వాహనాలు నడుపుతున్న వారిని ఆపి కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు. నంబర్ ప్లేట్ లేని వాహనదారులకు నంబర్ ప్లేట్లు వేయించామన్నారు. మరోసారి నంబర్ ప్లేట్ లేకున్నా, వాహనాల సైలెన్సర్ మార్చినా అటువంటి వాహనాలను సీజ్ చేసి ఆర్టీఏ కార్యాలయంకు అప్పచెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు ఉన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే చెల్లించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు భీమరాజు

కొడంగల్, ఆగస్టు 28 : పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువులు కొనసాగించాలంటే ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎంతో ముఖ్యమని రివల్యూషన్ స్టూడెంట్స్ యూనియన్ (ఆర్ఎస్‌యూ) రాష్ట్ర అధ్యక్షుడు భీమరాజు పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేద, మధ్యతరగతి విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్‌తోనే ఉన్నత విద్య పొందగలుగుతున్నారని, కానీ ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టి విద్యార్థుల ఆశను నిరాశపరుస్తున్నట్లు ఆరోపించారు. ఫీజురీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోగా మంత్రులు, ఎమ్మెల్యేలు విద్యార్థుల మనసు నొచ్చుకునే విధంగా మాట్లాడుతున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌యూ ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీధర్, ఆర్ఎస్‌యూ నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలకు గుర్తింపు వచ్చేలా కృషి చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న మండల ఇన్‌చార్జి ఎంఈవో వెంకటయ్య గౌడ్

పెద్దేముల్, ఆగస్టు 28 : విద్య, పరిపాలన బాధ్యతలు రెండు కేవలం ప్రధానోపాధ్యాయులకు మాత్రమే ఉంటాయని పెద్దేముల్ మండల ఇన్‌చార్జి ఎంఈవో వెంకటయ్యగౌడ్ అన్నారు. బుధవారం ఎమ్మార్సీ కార్యాలయంలో హెచ్ఎంలతో సమావేశమై పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఎంలు పాఠశాలకు గుర్తింపు వచ్చేలా, విద్యార్థుల జీవితాలు బాగుపడేలా చూసుకోవాలన్నారు. పాఠశాలల్లో పరిసరాల పరిశుభ్రత, మధ్యాహ్న భోజనం, విద్యార్థుల చదువు, పరిపాలన విధులు ప్రతి ఒక్క అంశంలో ప్రధానోపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. ప్రతి నెల హెచ్ఎంలు 30వ తేదీలోపు అన్ని రకాల బిల్లులను పంపిచేయాలని, బేస్‌లైన్ టెస్ట్ వివరాలను ఆన్‌లైన్‌లో,రిజిష్టర్లలో ఎప్పటికప్పుడు నమోదు చేసి పెట్టుకోవాలని సూచించారు. అనంతరం పలువురు హెచ్ఎంలు పాఠశాలల్లో స్కావెంజర్లు లేరని పాఠశాల పరిశుభ్రత కొరకు గ్రామ పంచాయతీ సిబ్బంది రావడం లేదని, అన్ని పనులు తామే చేసుకుంటున్నామని పలు సమస్యలను ఎంఈవో దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల కాంప్లెక్స్ హెచ్ఎంలు అక్కమాదేవి, సునీత, నర్సింగ్‌రావు, జోజప్ప, హెచ్ఎంలు రాజశేఖర్, నవీన్‌కుమార్, గోట్యా నాయక్, రవికాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రమేశ్, నగేష్, జ్యోతి, జయశ్రీ, అన్నపూర్ణ, సౌజన్య, అవంతి, అనురాధ పాల్గొన్నారు.

కొడంగల్, ఆగస్టు 28: పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి వేంకటేశ్వరస్వామి దేవా లంయలో శ్రీ కృష్ణాష్టమిని పురస్కరించకొ బుధవారం ఆలయ ప్రాంగణంలో ఉట్ల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆలయంలోని కృష్ణుడి ఉత్సవ మూర్తుల ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం నవమిని పురస్కరించుకొని ఉట్ల ఉత్సవాన్ని నిర్వహించిన అనంతరం శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీనివాసుడిని ప్రత్యేకంగా అలంకరించి తిరుచ్చి ఉత్సవంపై పట్టణ వీధుల్లో ఊరేగింపు చేపట్టారు.

బాల్య వివాహం నిలిపివేత

యాలాల,ఆగస్టు 28: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని అలాంటి వివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌హెచ్‌ఓ శంకర్ హెచ్చరించారు. బుధవారం మండల పరిధిలోని జుంటుపల్లి గ్రామంలో బొప్పల్లి వెంకటప్ప కూతురుకు బాల్య వివాహం చేస్తున్నట్లు సమాచారం రావడంతో సిబ్బందితో కలసి గ్రామానికి వెళ్లి వివాహాన్ని నిలిపివేశారు. తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం సదరు బాలికకు మనోధైర్యం అందించి చక్కగా చదిని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు.

IN THE COURT OF THE HON'BLE IX ADDL. DISTRICT JUDGE RANGA REDDY DISTRICT, AT: L.B. NAGAR
I.A. No. 752 of 2023
IN
I.A. No. 77 of 2023
IN
O.S. No. 917 of 2022
Between:
Ghousia Begum Nafees Sulthana And 5 Others ...Petitioners/Petitioners/ Proposed Party Plaintiff Nos. 4 to 9
AND
Syed Ali Hussain **(Died per LRs)** And 2 Others. Respondents/ Respondents/ Plaintiffs
Farah Education Society (Regd.4695/97) Rep.by Pasha Mohinddin and 6 Others ...Respondents/Respondents/Defendant Nos. 1 to 7
Asfia Fathima ...Respondent/Proposed Party Respondent/Proposed Lr of Plaintiff No. I Potta Dayakar And Another ...Respondents/ Defendant Nos.8 And 9.
To
13. G. Antaiah S/o. late G. Sivaiah, Aged: Major, Occ: agriculture, R/o. 7-85, Ambedkar nagar, Harijanawada, Chevella Village, R.R. Dist. (Respondent No. 13 in I.A. No. 752 of 2023/ Defendant No. 9 in O.S. No. 917 of 2022)
NOTICE
Please take notice that the above named Petitioners/Proposed Party Plaintiff Nos. 4 to 9 had filed the above Petition under order VI rule 17 cpc r/w section 151 cpc in I. A. No. 752 of 2023 in I. A. No. 77 of 2023 in 0. S. No.917 of 2022 and the said I.A is posted to 03-09-2024 for your appearance before the Hon'ble Court. Therefore, you are hereby directed to appear before the Hon'ble Court on 03-09-2024 at 10.30 AM either in person or through an Advocate, failing which the matter will be decided as per law.
(BY ORDER OF THE COURT)
CH. VENKATESHWARA REDDY, ADVOCATE
(Counsel for the Petitioners/Proposed Party Plaintiff Nos. 4 to 9)

IN THE COURT OF THE HON'BLE IX ADDL. DISTRICT JUDGE RANGA REDDY DISTRICT, AT: L.B. NAGAR
I.A. No. 681 of 2023
IN
I.A. No. 78 of 2023
IN
O.S. No. 917 of 2022
Between:
Ghousia Begum Nafees Sulthana And 5 Others ...Petitioners/Petitioners/ Proposed Party Plaintiff Nos. 4 to 9
AND
Syed Ali Hussain **(Died per LRs)** And 2 Others. Respondents/ Respondents/ Plaintiffs
Farah Education Society (Regd.4695/97) Rep.by Pasha Mohinddin and 6 Others ...Respondents/Respondents/Defendant Nos. 1 to 7
Asfia Fathima ...Respondent/Proposed Party Respondent/Proposed Lr of Plaintiff No. I Potta Dayakar And Another ...Respondents/ Defendant Nos.8 And 9.
To
13. G. Antaiah S/o. late G. Sivaiah, Aged: Major, Occ: agriculture, R/o. 7-85, Ambedkar nagar, Harijanawada, Chevella Village, R.R. Dist. (Respondent No. 13 in I.A. No. 681 of 2023/ Defendant No. 9 in O.S. No. 917 of 2022)
NOTICE
Please take notice that the above named Petitioners/Proposed Party Plaintiff Nos. 4 to 9 had filed the above Petition under order VI rule 17 cpc r/w section 151 cpc in I. A. No. 681 of 2023 in I. A. No. 78 of 2023 in 0. S. No.917 of 2022 and the said I.A is posted to 03-09-2024 for your appearance before the Hon'ble Court. Therefore, you are hereby directed to appear before the Hon'ble Court on 03-09-2024 at 10.30 AM either in person or through an Advocate, failing which the matter will be decided as per law.
(BY ORDER OF THE COURT)
CH. VENKATESHWARA REDDY, ADVOCATE
(Counsel for the Petitioners/Proposed Party Plaintiff Nos. 4 to 9)

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★ కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326218

FARM PLOT SALE

★ యావారం సాగర్ హైవే గజం: 4,999/- ప్రూట్ ప్లాంటేషన్‌తో ఫార్మాసిటీ, RRRకి దగ్గరలో & బాలానగర్ జడ్చర్ల బెంగళూరు హైవేకి గజం: 3,999/- శ్రీగంధం చెట్లతో ప్లాట్లు కలవు. స్పాట్ రిజి|| 7780483434.
NT-332574

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

బొంరాస్‌పేట, ఆగస్టు 28: మండలంలోని అల్లికాన్‌పల్లి పాఠశాలలోని 50 మంది విద్యార్థులకు యూత్ ఫర్ సేవా సంస్థ సహకారంతో బుధవారం టీవీవీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్, దుద్యాల జీహెచ్ఎం విజయరామారావు నోటు పుస్తకాలు, కంపాక్స్ బాక్స్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాములు, మల్లప్ప, అశోక్, అరుణ పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చేస్తే జైలు శిక్ష తప్పదు..

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న స్వచ్ఛంద సంస్థ సభ్యులు

ధారూరు,ఆగస్టు 28: బాల్య వివాహాలను నిషేధించాలని, బాల కార్మికులు లేకుండా చూడాలని ధారూరు తహసీల్దార్ షాజీద బేగం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో ధారూరు పోలీసులు, సాధన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్య వివాహాలులేని భారతదేశం కోసం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మాయికి 18 ఏండ్లు, అబ్బాయికి 21 ఏండ్లు నిండిన తర్వాతనే వివాహం చేయాలన్నారు. ఇందుకు విరుద్ధంగా పెళ్లి చేస్తే చట్ట ప్రకారం రెండు సంవత్సరాలు జైలు, రూ లక్ష జరిమాన విధిస్తారన్నారు. పెళ్లికి సహకరించిన వారు కుడా శిక్షార్హులు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీస్ అథారటి చీఫ్ అడ్వొకేట్ వెంకటేశం, ధారూరు సీఐ రామకృష్ణ, ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్, కేజీబీవీ ఎస్వో స్రవంతి, అంజయ్య, శ్రీనివాస్, కరీమ్, శివలక్ష్మి, కన్యాకుమారి, అసీ మాబేగం, మమత, కేజీవీబీ , పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

అంబురామేశ్వర జాతరను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

పెద్దేముల్, ఆగస్టు 28 : సెప్టెంబర్ 2న తట్టిపల్లి పరివాహక ప్రాంతంలో జరుగబోయే శ్రీ అంబురామేశ్వర జాతరను ప్రశాంత వాతావర ణంలో నిర్వహించేందుకు ఆలయ కమిటీ పెద్దలు, ప్రజ లు, భక్తులు పోలీసు వారికి సహకరించాలని తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి కోరారు. బుధవారం మండల పరిధిలోని తట్టేపల్లి పరివాహక ప్రాంతంలోని అంబురామేశ్వర ఆలయ ప్రాంగణాన్ని, పరిసరాలను, అక్కడ నెలకొన్న పరిస్థితులను స్థానిక ఎస్ఐ కె.గిరితో కలిసి పరిశీలించి, ఆలయ కమిటీ వారితో పలు అంశాలపై చర్చిం చారు. అనంతరం గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబురామేశ్వర ఉత్స వాల నేపథ్యంలో పట్టిష్టమైన గట్టి పోలీసు బందోబస్తును నిర్వహించ డానికి గాను ఆలయ ప్రాంగణాన్ని, ఆలయ ప్రధాన రహదారిని, పార్కింగ్ స్థలాన్ని,దుకాణాల ఏర్పాటు చేసే సముదాయాన్ని,వీఐపీ రోడ్డు మార్గాన్ని, గుడి దగ్గర భక్తుల కోసం ఏర్పాటు చేయనున్న క్యూ లైన్, ఆలయ పరిసరాలను పరిశీలించినట్లు తెలిపారు. ఆలయ కమిటీ వారు స్వచ్ఛందంగా జాతర ఉత్సవాలలో భక్తులకు సహాయ సహకారాలను అందించడానికిగాను కొంతమంది వాలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఆయన వెంట ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశం, సభ్యులు శంకర్, నర్సింహులు, హనుమంతు, గోపాల్ చౌహాన్, బి.నర్సింహులు, బాలకృష్ణ, కె.అంజప్ప ఉన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962

KG REDDY College of Engineering & Technology
AN AUTONOMOUS INSTITUTION
Approved by AICTE , New Delhi, Affiliated to JNTUH, Hyderabad (Non-Minority Institution) Recognized by UGC under section 2(f) of UGC act 1956
NAAC A+ GRADE NBA
Chilkur (Vill), Moinabad (Mdl), R. R Dist, TS-501504. Ph: 9492221222
Website: www.kgr.ac.in Email: info@kgr.ac.in

SPOT ADMISSION NOTIFICATION FOR B.TECH I YEAR TGEAPCET-2024

Courses	CSM	CSD	ECE	CIVIL	MECH
Vacancies	2	3	10	4	9

Application form & Instructions to candidates can be obtained from the College on all working days from 9.00 AM to 4.30 PM. Filled Applications should be submitted on or before **31 August, 2024** in the College Admission Section. Spot Admissions will be done on **02 September, 2024.** College Tuition Fee Rs. 1,00,000/- per year. Candidates are instructed to attend the Spot Admissions along with all Original Certificates. The eligibility norms & Admission procedure will be strictly made as per guidelines given by the Convener, TGEAPCET-2024.
***Note: Fee reimbursement is not applicable to the Candidates admitted under Spot Admissions.**
Sd/- PRINCIPAL